

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

11 ఆదివారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేని లీలా కృష్ణ ప్రసాద్



**విఆర్ పురం-అక్టోబర్ 10( సత్యనిష్ట):**ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని అయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ను నిలిపివేయాలని అండిమేని లీలా కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు ఆయన మాట్లడుతూ తొలిగించిన ఓట్లను తిరిగి చేర్చాలని ఓట్లు తొలిగింపునకు కారణమైన అధికారిని బిజెపి ప్రభుత్వం విధుల్లో కొనసాగించడం దుర్మార్గమున్నారు ప్రతిపక్ష ఎంపీలు శాంతియుత నిరసనలు చేపడితే దాడులు అరస్టులు చేయడం ప్రజా స్వామ్యానికి కళంకమన్నారు ఎన్నికల వ్యవస్థను రూపొందించాలని డిమాండ్ చేశారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా గుట్టు రట్టు:

## నలుగురు నిందితుల అరెస్ట్

- ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 9 చోరీలకు పాల్పడిన ముఠా
- జైలులోనే స్కెచ్.. బయటికొచ్చాక చోరీల బాట
- రూ. 21.05 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**మర్రిగూడ-సత్యనిష్ఠ :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వరుస చోరీలతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను మర్రిగూడ, చింతపల్లి పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి సుమారు 11 తులాలు బంగారం, 1.5 కిలోల వెండి, 2 ద్విచక్ర వాహనాలు మరియు 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు వెల్లడించారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 21.05 లక్షలు ఉంటుందని తెలిపారు.

**జైలు పరిచయంతోనే నేర ముఠాగా మారిన వైనం**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆస్తి సంబంధిత నేరాల నివారణకు నాంపల్లి సర్కిల్ పరిధిలో వాహనాల తనిఖీ చేపడుతుండగా, అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. మర్రిగూడ (జతీ. చీశీ. 118/2026), చింతపల్లి (Cr. No. 38/2026) కేసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ప్రధాన నిందితుడు బొల్లెమోని అంజి (స్వామి) గతంలో పలు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లిన సమయంలో మిగిలిన ముగ్గురితో పరిచయం ఏర్పడింది. జైలు నుండి విడుదలయ్యాక సులభంగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో వీరంతా కలిసి ముఠాగా ఏర్పడి పగటిపూట తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడటం ప్రారంభించారు.




**9 చోరీల్లో ప్రమేయం-అరెస్టయిన నిందితులు వీరే:**

మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడు, దేవరకొండ, కనగల్, నకిరేకల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 9 చోరీలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు.

**అరెస్టయిన వారి వివరాలు:**

బొల్లెమోని అంజి అలియాస్ స్వామి (29)-వనపర్తి (ప్రధాన నిందితుడు)

పూజారోల్ల శివకుమార్ అలియాస్ శివయ్య (23)-బోరబండ, హైదరాబాద్

సంపంగి రాజు అలియాస్ రాము (30)-అప్పరాల, వనపర్తి జిల్లా

గోపి అరుణ్‌కుమార్ (23)-దేవరకద్ర, మహబూబ్‌నగర్ జిల్లా

**పోలీస్ బృందానికి రివార్డులు- డీఎస్పీ అభినందనలు**

వరుస చోరీల కేసును అత్యంత ప్రతిభావంతంగా ఛేదించిన మర్రిగూడ ఎస్ఐ బి. రాంబాబు, చింతపల్లి ఎస్ఐ ఎం. రామ్మూర్తి మరియు పోలీస్ సిబ్బంది (కిషన్, శరణ్, వేణుగోపాల్, అనిల్, యాదగిరి, సత్యనారాయణ, యాదయ్య)లను డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

ప్రజలు నివాస ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్ల సమస్యను పరిష్కరించాలి



- పొన్నం ప్రభాకర్‌కు లారీ యజమానుల సంఘాల వినతి

**కోదాడ - అక్టోబర్ 10 (సత్యనిష్ట)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య గూడ్స్ రవాణా వాహనాలకు కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేయడంలో గత 12 సంవత్స రాలు గా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించి, రెండు రాష్ట్రాల లారీ యజమానులకు ఊరట కల్పించాలని కోరుతూ ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లారీ యజమానుల సంఘాల ప్రతి నిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య గూడ్స్ రవాణా వాహనాలకు కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్ల జారీ అంశం పెండింగ్ లో ఉండటం తో రెండు రాష్ట్రాల లారీ యజమానులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ప్రతినిధులు మంత్రి దృష్టి కి తీసుకు వచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రవాణా శాఖ మంత్రి పరస్పరం చర్చించి, సమన్వయం తో తగిన చర్యలు తీసు కోవాలని సంఘముల నాయకులు విజ్ఞప్తి చేశారు. 12 సంవత్సరాలుగా కొన సాగుతున్న ఈ సమస్య కు పరిష్కారం చూపడం ద్వారా రెండు రాష్ట్రాల్లోని లారీ యజమాను లకు ఎంతో ఉపశమనం కలుగు తుందని వివరించారు. లారీ యజమానుల ప్రతినిధుల విజ్ఞప్తి పై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య గూడ్స్ రవాణా సజావుగా సాగేందుకు, లారీ యజమానులు ఎదు ర్కొంటున్న సమస్య కు పరిష్కారం లభించేందుకు ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు, కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏవివి సత్య నారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు, తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి దుర్గాప్రసాద్, సంఘ సభ్యులు గణేష్ యాదవ్, చాన్ సాబ్, మహమ్మద్ అక్బర్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- 50వ సారి రక్తదానం అభినందనీయం
- స్వర్ణ భారతి ట్రస్ట్ చైర్మన్ నీలా సత్యనారాయణ



**కోదాడ - అక్టోబర్ 10 (సత్యనిష్ట)** రక్తదానం ప్రాణ దానం తో సమానం అని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నీలా సత్య నారాయణ అన్నారు. శనివారం కోదాడ పట్టణానికి చెందిన కందిబండ శ్రీనివాసరావు కు అత్య వసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడం తో వెంటనే స్పందించిన ఓరుగంటి కిట్టు 50 వ సారి రక్తదానం చేసి ప్రాణ దాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఆపత్కాలంలో కిట్టు వెంటనే స్పందించి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. స్వర్ణ భారతీ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 1200 మందికి రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం శాలువా తో కిట్టును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చారుగాండ్ల ప్రవీణ రాజశేఖర్, వెంపటి వెంకట రమణ, పత్తి నరేందర్, పందిరి సత్య నారాయణ, హుస్సేన్ రావు, కందిబండ శ్రీనివారావు, పైడిమరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న : సర్పంచ్ దున్నా



**కోదాడ - అక్టోబర్ 10 (సత్యనిష్ట)** జాతీయ స్థాయి క్రికెట్ క్రీడల విజయవంతానికి అందరు. సహక రించాలని, క్రీడలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 11 వ తేదీ నుండి 21 వరకు దసరా పండుగ పురస్కరించు కొని ఏఎన్ఆర్ ఫౌండేషన్ సహకారం తో నడిగూడెం లో నిర్వహిస్తున్న ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్ 2026 జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రా లను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఉప సర్పంచ్ నాగరాజు తో కలిసి శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల ప్రారంభానికి రాష్ట్ర మంత్రి నల మాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాణాల సతీష్ కుమార్, గంటేపంగు నాగార్జున తదితరులు ఉన్నారు.

## వాయిలసింగవరం గ్రామంలో వీబీజీరామ్జీ పథకం సామాజిక తనిఖీపై గ్రామసభ

- గ్రామసభకు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు



**కోదాడ - అక్టోబర్ 10 (సత్యనిష్ట)** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ఈరోజున వీబీజీరామ్జీ పథకం 2025-2026 ఆర్థిక సంవత్సరం లో జరిగిన పనులపై మరియు చేయూత పెన్షన్ల పై సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సామాజిక తనిఖీ డిఆర్పీ ముత్తయ్య తనిఖీ పై నివేదికను చదివి వినిపించారు. గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. బ్యాంకింగ్ సేవల వినియోగం డిజిటల్ లావాదేవీలు పొదుపు యొక్క ప్రాముఖ్యత భీమా పథకాలు పెన్షన్ పథకాలు రుణాల వినియోగం లో తీసు కోవాల్సిన జాగ్రత్తలు సైబర్ మోసాల నుండి రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఆర్థిక ప్రణాళిక తో ముందుకు సాగాలని ప్రభుత్వ మరియు బ్యాంకులు అందిస్తున్న వివిధ ఆర్థిక సేవలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల వీబీజీరామ్జీ పథకం ఏపీవో నూక బత్తిన వెంకన్న, చింతకుంట్ల సతీష్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కాకర్ల సౌమ్య, వార్డు సభ్యులు బొడ్డుపల్లి ప్రవీణ్, మేట్లసంఘం నాయకు లు కొల్లు సుబ్బారావు, గడ్డం వీరబాబు, బుర్రా వీరబాబు, చింతా సునిత మేళ్ళచెర్వు గురవయ్య, గరిడేపల్లి కనకయ్య, కంటు చామంతి, ఆశావర్కర్ మరియమ్మ మరియు కూలీలు గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగింటి ఆడపడుచుల ఆత్మ గౌరవం బతుకమ్మ

- రంగు రంగుల పూలతో బతుకమ్మను తయారు చేస్తున్న మహిళలు
- మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన



**కోదాడ - అక్టోబర్ 10 (సత్యనిష్ట)** తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ అని , బతుకమ్మ అంటే "బతుకు అమ్మా!" అని. అమ్మ వారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి, వివిధ రకాల కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చి, భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అని మహిళా మండలి అధ్యక్షు రాలు నూనె సులోచన అన్నారు. శనివారం కోదాడలోని నరేంద్రుని నాగేశ్వరరావు నిర్మల నివాసంలో మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ ను తయారు చేశారు. బతుకమ్మ పండుగ రోజు వారి విశిష్టత గురించి వివరించారు.

**బతుకమ్మ పండుగ విశిష్టత**

ప్రకృతి ఆరాధన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో ప్రకృతిని పూజించడం జరుగు తుందన్నారు. గౌరీ దేవిని పూజిస్తూ మహిళల జీవన సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు ను ఆకాంక్షించడం, స్త్రీల గౌరవం అని అన్నారు. కులమత భేదాలు లేకుండా మహిళలంతా ఒక చోట చేరి పండుగ జరుపు కోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. జాన పద పాటలు, ఆటలు, సంప్రదాయ దుస్తులు, పూల అలంకరణ లతో ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడు కోవడం, స్థానికంగా లభించే పూలను ఉపయో గించడం ద్వారా ప్రకృతి తో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేయడం, బతుకమ్మను సాధారణంగా ఆశ్వయుజ మాసంలో మహాలయ అమా వాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ప్రతి రోజుకు ఒక ప్రత్యేక మైన పేరు, నైవేద్యం, ఆచార ప్రాధాన్యం ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమం లో జగిని విజయమ్మ, బొడ్ల భాగ్యలక్ష్మి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో-ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**సూర్యాపేట మండల విద్యాధికారి**

**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విద్యా క్యాలెండర్ ప్రకారం రాష్ట్రంలోని పాఠశాలలకు 2026 అక్టోబర్ 10వ తేదీ నుండి అక్టోబర్ 22వ తేదీ వరకు మొత్తం 13 రోజుల పాటు దసరా సెలవులు ప్రకటించినట్లు సూర్యాపేట మండల విద్యాధికారి తెలిపారు. అక్టోబర్ 23వ తేదీన పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. జిల్లా విద్యాశాఖాధికారి, సూర్యాపేట వారి ఆదేశాల మేరకు సూర్యాపేట మండల పరిధిలోని అన్ని ప్రైవేట్, ఎయిడెడ్ మరియు అన్ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.దసరా సెలవుల సమయంలో పదో తరగతి విద్యార్థులతో పాటు ఏ తరగతి విద్యార్థులకూ ప్రత్యేక తరగతులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. సెలవుల సమయంలో పాఠశాలలను నిర్వహించడం లేదా విద్యార్థులను పాఠశాలలకు పిలిపించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే, సంబంధిత పాఠశాలలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, పాఠశాల గుర్తింపు రద్దుకు సంబంధించిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

కావున, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను గౌరవిస్తూ దసరా సెలవులను తప్పనిసరిగా అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించరాదని సూర్యాపేట మండల విద్యాధికారి తెలిపారు.

# సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

**సిపిఎం మండల కమిటీ కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ,సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసగాని భద్రయ్య**




**కోదాడ-అక్టోబర్ 10 (సత్యనిష్ట):** సూర్యాపేట జిల్లాల్లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండి పోతున్న, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించక పోవడం పట్ల సిపిఎం మండల కమిటీ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారా యణ, సభ్యులు కేసగాని భద్రయ్య అగ్రహం వ్యక్తం చేశారు. సూర్యపేట జిల్లాలో వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికను చేపట్టాలని డిమాండ్ చేశారు. నడిగూడెం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. జిల్లాల లో రైతులు ఎంతో ఆశ తో సాగు చేసిన వరి పంటకు అవసరమైన సమయం లో నీరు లేక విద్యుత్ రాక పంటలు ఎండి పోతున్నాయని అన్నారు. పంట చేతి కందే సమయం లో విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టం నష్ట పోతున్నారని పేర్కొన్నారు. కరెంటు కోసం రైతులు పొలాల వద్ద పడికపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోజుకు కేవలం 6 గంటల వరకు మాత్రమే విద్యుత్ అందుతుందన్న పరిస్థితుల్లో వ్యవసాయం ఎలా సాధ్య మవుతుందని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నారు. కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పనులు ఉచితంగా కల్పించి, పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో తాగునీరు పశువులకు మేత సాగు నీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

# 2027 జనవరి 10 నుంచి జరిగే జనగణనను ఓబీసీలు బహిష్కరించాలి

- ఓబీసీలను లెక్కించకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం
- ఓబీసీలను లెక్కించకుండా జనగణన చేస్తే బిజెపికి పుట్టగతులు ఉండవు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



**హైదరాబాద్-అక్టోబర్ 10 (సత్య నిష్ఠ):**ఓబీసీలను లెక్కించకుం డా జనగణన చేయడం చాలా సిగ్గుచేటని జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలను లెక్కించకపోతే బిజెపి పార్టీకి పుట్టగతు లు ఉండవని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ హెచ్చరించారు.2027 జనవరి 10 నుంచి జరిగే జనగణన రెండో దశను ఓబీసీలంతా బహిష్కరించాలని లింగం గౌడ్ పిలుపునిచ్చారు.ఇప్పటికే ఓబీసీల జనాభా లెక్కల వివరా లు లేకపోవడం వల్ల ఓబీసీలకు రావలసిన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీసీలకు న్యాయపరంగా దక్కాల్సిన వాటా దక్కాలంటే కచ్చితంగా కులగణన అవసరమని అన్నారు.కులగణన జరిగితేనే విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపుదలకు ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు.

# తడకమళ్ల ఆంజనేయులు అమృతమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం



**నార్కెట్పల్లి-అక్టోబర్10(సత్యనిష్ఠ):** నార్కెట్పల్లి, వాస్తవ్యులు తడకమళ్ల ఆంజనేయులు అమృత మ్మ, తెలుకుట్ల రవికుమార్, సోమాశెట్టి సంబ శివరావ్ గార్ల జ్ఞాపకార్థంగా తడకమళ్ల నరేష్ వారి కుటుంబ సభ్యులు కలిసి, బిక్షాటన చేసే వారికీ, నిరుపేద లకు, బాటసారులకు, నిస్సహా యులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 658 రోజున అన్నదానం చేయడం జరిగింది.తడకమళ్ల నరేష్ మాట్లాడుతూ మా ఇంటి పెద్దలు మా అమ్మ నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్దగా తీర్చి దిద్దరు, వారి ఆత్మ చల్లగా ఉండాలి అని,పితృదేవతలు, వారి దీవెనలు మా ముందు తరాలకు కావాలి కాబట్టి పితృ పక్షాల మాసం మహాలయ అమావాస్య సందర్భంగా అన్నదానం చేపిస్తే కుటుంబనికి మంచిది అని నమ్మకం.వారు మా నుండి దూర మైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపో యినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పసునూరి దయాకర్, వార్త విలేకరి బండారు రాంబాబు, గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లోని కేకే టవర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్ -అక్టోబర్ 10( సత్యనిష్ఠ )** హైదరాబాద్ లోని హయత్ నగర్ లో గల కేకే టవర్ లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ దసరా వేడుకలను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేకే టవర్స్ లో నివాసం ఉండే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చింతపల్లి లింగమయ్య పుట్టినరోజు వేడుకలు

**నలగొండ-అక్టోబర్ 10( సత్యనిష్ఠ):** మాల మహానాడు జిల్లా నాయకులు, మమత స్కూల్ పూర్వ విద్యార్థి చింతపల్లి లింగమయ్య పుట్టినరోజు వేడుకలను నల్గొండలోని ఎల్పిటి మార్కెట్లో గల నీలగిరి ప్రాపర్టీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మమత స్కూల్ విద్యార్థులు లింగమయ్యకు పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపినారు. భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగం వెంకటరమణ, బుర్ర నాగరాజు, గోలి సైదులు, మేతరి శ్రీనివాస్ ,గోగుల శ్రీహరి , తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం సీనియర్ సభ్యులు దండంపెల్లి మారయ్య మృతి నివాళులర్పించిన జిల్లా నాయకులు

**నలగొండ-అక్టోబర్ 10( సత్యనిష్ఠ):** ప్రథమంలోని 11వ డివిజన్ కతాల్ గూడ కు చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు కల్లుగీత కార్మిక సంఘం నాయకులు దండెంపల్లి మారయ్య మరణం ఆ ప్రాంత ప్రజలకు,సీపీఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం అనారోగ్యంతో మరణించిన సిపిఎం సీనియర్ సభ్యులు దండెంపల్లి మారయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం పార్టీ తరపున నిర్వహించిన అనేక ప్రజాపోరాటాలలో ముందు



ఉండేవారని పేదలకు ఇళ్ల స్థలాలు కల్లుగీత కార్మికుల లైసెన్సులు గుర్తింపు కార్డులు ఇప్పించడంలో వారు ఎంతో కృషి చేశారని కొనియాడారు వారు కోరుకున్న దోపిడీ లేని సమసమాజ స్థాపనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు వారి కుటుంబ సభ్యులు పేదల హక్కుల కోసం జరిగే పోరాటంలో పాల్గొనాలని కోరారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ అవుట రవీందర్, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య, కుటుంబ సభ్యులు శంకర్, ఆంజనేయులు పెద్దిరాజు, వెంకన్న యాదగిరి కలమ్మ జయమ్మ జానమ్మ తదితరులు పాల్గొన్నారు **పలువురు సంతాపం** మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ దండెంపల్లి పరశురాం, వెంకన్న పాలకూరి సంతోష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య, మక్కపల్లి అంజయ్య తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు షేక్ రఫీ,పజ్జురు శంకరయ్య, రమేష్, తదితరులు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు